క్లుప్తంగా

తండు కృష్ణయ్య గౌడ్ మృతి బాధాకరం


నివాళులర్పిస్తున్న రవీంద్రకుమార్

డిండి : మండల పరిధిలోని బొగ్గులదొన గ్రామానికి చెందిన తండు కృష్ణయ్య గౌడ్ మృతి బాధాకరమని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. సోమవారం కృష్ణయ్యగౌడ్ మృతదేహానికి పూలమాలలు వేసి ఆయన నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట ఆ పార్టీ మండలాధ్యక్షుడు రాజీనేని వెంకటేశ్వర రావు, గిరమోని శ్రీను, వెంకటయ్య, గుర్రం సురేష్, రశీదు, వెంకటయ్య, శైలేష్, జయంత్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల ఆందోళన

దేవరకొండ : దేవరకొండ కోర్టు ఆవరణలో ఇటీవల సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రారంభ కార్యక్రమంలో తమపై వివక్ష చూపారని ఆరోపిస్తూ పలువురు న్యాయవాదులు సోమవారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ప్రారంభోత్సవం సందర్భంగా తమను వేదికపైకి పిలవకపోవడం సమంజసం కాదన్నారు. ఇందుకు సంబంధించి త్వరలో అధికారులను కలిసి విన్నవిస్తామని తెలిపారు. నిరసన వ్యక్తం చేసిన వారిలో న్యాయవాదులు వస్కుల శ్రీనివాస్, మాతంగి సురేష్, కొమ్ము రాజశేఖర్, ఎర్ర కృష్ణ, కోరె శ్రీనివాస్, మద్దిమడుగు రామస్వామి, నూనె సురేష్, తదితరులున్నారు.

ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని వినతి

వేములపల్లి (మాడుగులపల్లి): మాడుగులపల్లిలో పనిచేస్తున్న విలేకరులకు ప్రభుత్వం వెంటనే ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని పలువురు విలేకరులు సోమవారం తహసీల్దార్ పద్మకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, రసూల్, సైదులు, మౌలాలి, సురేందర్, చక్రపాణి, సతీష్ పాల్గొన్నారు.

ఏరియా ఆస్పత్రిలో అన్నదానం


అన్నదానం చేస్తున్న వాసవి క్లబ్ సభ్యులు

మిర్యాలగూడ అర్బన్ : వాసవిక్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖరగుప్త జయంతి సందర్భంగా సోమవారం స్థానిక ఏరియా ఆస్పత్రిలో రోగులు, వారి సహాకులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్ పర్సన్ వీరవెల్లి పద్మావతి, మిట్టపల్లి భాస్కర్, రాయపూడి భవాని, తిరునగరు పద్మావతి, రమాదేవి, ఇందిరా, గుండ లక్ష్మి, సోమ రమ్య, పబ్బతి లక్ష్మణ్, వరలక్ష్మి, సాయి ప్రియ తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వాలు అధికంగా నమోదు చేయించాలి

డిండి : బీజేపీ సభ్యత్వాలను మండలంలో అధికంగా నమోదు చేయించాలని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు నరేందర్‌రెడ్డి పార్టీ కార్యకర్తలు, నాయకులకు సూచించారు. సోమవారం మండల పరిధిలోని కందుకూర్ గ్రామంలో ప్రారంభించిన ఆ పార్టీ సభ్యత్వ ప్రారంభ కార్యక్రమానికి దేవరకొండ అసెంబ్లీ కన్వీనర్ ఏటీ.కృష్ణతో కలిసి ఆయన హాజరై మాట్లాడారు. పార్టీలో పని చేసిన వారికి భవిష్యత్‌లో పదవులు వస్తాయని, రానున్న పంచాయతీ ఎన్నిల్లో పోటీ చేసేందుకు యువత సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కొండలు, రాఘవేంద్ర, రామకృష్ణ, సాయిగౌడ్ , శ్రీను, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీకృష్ణుడి విగ్రహ ఊరేగింపు


ఊరేగింపులో పాల్గొన్న ఎస్ఐ, భక్తులు

కొండమల్లేపల్లి : త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక నల్లగొండ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కొండమల్లేపల్లిలో శ్రీకృష్ణ భగవానుడి ప్రతిమ ఊరేగింపు నిర్వహించారు. శ్రీకృష్ణాష్టమి సందర్భంగా గత నెల 26న నల్లగొండ రోడ్డులోని ఎస్‌ఎల్‌బీసీ కార్యాలయం సమీపంలో శ్రీకృష్ణుడి ప్రతిమను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రామ్మూర్తి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమన్‌రెడ్డి, ఆంజనేయులు, వెంకటేశం, శ్రీనివాసులు ఉన్నారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- జెడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి
- వర్షాలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన మండల ప్రత్యేకాధికారులు

మిర్యాలగూడ : ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని జెడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురవడంతో దెబ్బతిన్న రోడ్లు, కూలిన ఇండ్లు, భవనాలను వెంటనే గుర్తించాలని, గ్రామాల్లో శానిటేషన్ పనులు వేగవంతం చేయాలన్నారు. అదేవిధంగా కూలిన విద్యుత్ స్తంభాలను, వైర్లను పునరుద్ధరించాలన్నారు. కలుషిత నీరు లేకుండా తాగునీటిని అందించి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా శానిటేషన్ చర్యలతోపాటు దోమల నివారణకు ఫాగింగ్ చేయాలన్నారు. అధికారులందరూ అప్రమత్తంగా ఉండి పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శేషగిరిశర్మ, మండల పంచాయతీ అధికారి రమేష్, వివిధ గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

త్రిపురారం : అధికంగా వర్షాలు కురుస్తున్న కారణంగా అధికారులు నిర్లక్ష్యం చేయకుండా గ్రామాల్లో అందుబాటులో ఉండాలని జెడ్పీ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి ఆదేశించారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో గ్రామాల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. మురుగు కాలువలో బ్లీచింగ్ పౌడర్ చల్లించి దోమల నివారణ చర్యలు చేపట్టాలన్నారు.గ్రామ ఓటర్ లిస్టుల నిర్వహణ, మెర్జింగ్‌ను సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ విజయకుమారి, ఎంపీఓ సుధీర్‌కుమార్, రాజేంద్రకుమార్ ఉన్నారు.

దేవరకొండ : భారీ వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని దేవరకొండ మండల ప్రత్యేక అధికారి, వ్యవసాయ శాఖ ఏడీఏ శ్రీలక్ష్మీ అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయా శాఖల మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన


మిర్యాలగూడ : సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి

సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. పంచాయతీల్లో పారిశుద్ధ్య సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆమె పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. అంతేగాకుండా రక్షిత మంచినీరు, విద్యుత్, రోడ్లు దెబ్బతినడం వంటి ప్రధాన అంశాలపై దృష్టి సారించాలని ఆమె పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించి ఉన్నతాధికారులకు నివేదించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ నీలిమ, మిషన్ భగీరథ డీఈఈ నగేష్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని మండల ప్రత్యేక అధికారి విజయేందర్‌రెడ్డి సూచించారు. సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో పలు శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండల పరిధిలో వర్షాల వల్ల పంట నష్టం, మిషన్ భగీరథ నీటి సరఫరా, శానిటేషన్ అంశాలపై దృష్టి సారించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, విద్యుత్ శాఖ అధికారులతో పలు అంశాలపై సూచనలు చేశారు. సమావేశంలో ఎంపీడీఓ రాంరెడ్డి, ఎంపీఓ సీజేఎస్.రావు, అధికారులు పాల్గొన్నారు.

బలహీనమైన చెరువు, కాల్వల కట్టలను గుర్తించాలి

గుర్రంపోడు : మండలంలో ఏఎమ్మార్పీ కాల్వలు, చెరువులు, కుంట కట్టలు బలహీనంగా ఉన్న చోట్ల ముందస్తుగానే గుర్తించి దిగువన ఉన్న పంటపొలాలు ముంపునకు గురికాకుండా చర్యలు చేపట్టాలని డీఎస్, మండల ప్రత్యేక అధికారి వి. వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావాణిలో పాల్గొని అధికారులతో వర్షాల పరిస్థితిపై సమీక్షించారు. వైద్య సిబ్బంది


దేవరకొండ : సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఏడీఏ శ్రీలక్ష్మీ


గుర్రంపోడు : అధికారులతో సమీక్షిస్తున్న మండల ప్రత్యేక అధికారి, డీఎస్ఓ వెంకటేశ్వర్లు

సెలవు రోజుల్లోనూ అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలన్నారు. అనంతరం కేజీబీవీలో మధ్యాహ్న భోజనం నాణ్యతను చూసి పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మంజుల, సివిల్ సప్లయ్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సైదులు పాల్గొన్నారు.

పెద్దవూర : ఎడతెరిపి లేని వర్షాలు కురుస్తున్నందున గ్రామాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసి అంటు వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని మండల ప్రత్యేక అధికారి రాజ్‌కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు కూలిపోయే దశలో ఉన్న ఇళ్లను ఖాళీ చేయించి ప్రభుత్వ భవనాలలో పునరావాసం కల్పించాలని, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు హెడ్ క్వార్టర్‌లో ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ సరోజపావని, ఎంపీడీఓ ఉమాదేవి, డీఈఈ నర్సింహారెడ్డి, ఏఓ సందీప్, ఏఈలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వివేకానంద కాలనీ సమస్యలు పరిష్కరించాలి

- అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ : పట్టణంలోని వివేకానంద కాలనీ ఆరో వార్డు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అధికారులను ఆదేశించారు. వరదనీటితో నిండిపోయి వివేకానంద కాలనీ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అధికారులతో కలిసి కాలనీని పరిశీలించారు. గతంలో కాలనీలో ఉన్న కాల్వను చిన్నదిగా చేసి పూడ్చడంతో కాలనీలోకి ప్రవేశించే రహదారి పూర్తిగా వరద నీటిలో నిండిపోవడంతో కాలనీలోకి నీరు వస్తుందని కాలనీవాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కాల్వకు మరమ్మతులు చేపట్టి నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.


వివేకానంద కాలనీని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, అధికారులు

పొలాల్లో వర్షపు నీరు నిల్వ ఉంచొద్దు

మిర్యాలగూడ : వర్షాల కారణంగా వరి చేలలో నీరు నిలిచినట్లయితే కాల్వల ద్వారా బయటకు పంపించాలని, కురుస్తున్న అధిక వర్షాల నేపథ్యంలో రైతులు జాగ్రత్తలు పాటించాలిన ఏఓ సైదానాయక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటివరకు నార్లు పోయని రైతులు వర్షాలను సద్వినియోగం చేసుకోని దమ్ము చేసుకోవాలన్నారు. పత్తిచేలో నీరు నిలిచినట్లయితే పూత, పిందె, కాయలు రాలిపోయి ఆకులు ఎర్రబడి వాడిపోయి రాలిపోతుందని, పొలంలో నీటిని తొలగించుకోవాలన్నారు. ఎకరాకు 25- 30 కిలోల యూరియా, 10-15 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్‌ను అదనంగా వేయాలన్నారు. వాతావరణం అనుకూలించిన వెంటనే పలుమార్లు అంతరకృషి చేయాలన్నారు. మిరప పంటలో నీరు నిల్వ ఉండకుండా కాల్వల ద్వారా బయటకు తొలగించాలన్నారు. వెంటనే 600 గ్రాముల కాపర్ ఆక్సిక్లోరైడ్ 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలని, ఇలా వారం రోజుల వ్యవధిలో రెండు మూడు సార్లు పిచికారీ చేసుకోవాలన్నారు. భూమి కోతకు గురికావడం వల్ల భూమిలో ఉన్న పోషకాలు నీటితోపాటు కొట్టుకపోవడం జరుగుతుందని, దీన్ని నివారించడానికి ఎకరాకు 30కిలోల యూరియా, 15-20 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్‌ను వేసుకోవాలన్నారు.

సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు పాటించాలి

డిండి: సీజనల్ వ్యాధులపై జాగ్రత్తగా ఉండాలని జిల్లా మలేరియా ఆఫీసర్ దుర్గయ్య ప్రజలకు సూచించారు. మండల పరిధిలోని చెర్కుపల్లిలో ఇటీవల డెంగీ జర్వం బారిన పడిన కేసు నమోదు కావడంతో సోమవారం చెర్కుపల్లి గ్రామంలో దాదాపు 50 ఇళ్లను పరిసరాలన పిశీలించి ప్రీతమ్ మందును శానిటైజేషన్ చేయించారు. అనంతరం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను కూడా పరిశీలించి విద్యార్థులు గురవుతున్న అనారోగ్య సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట పీహెచ్‌సీ మండల వైద్యాధికారి ఎస్.శైలి.ఏఎన్ఎంలు,ఆశాలు తదితరులున్నారు.


కేజీబీవీ పరిసరాలను పరిశీలిస్తున్న దుర్గయ్య

అర్హులైన రైతులందరికీ రుణమాఫీ


కొత్తపల్లిలో రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

హాలియా : అర్హులైన రైతులందరికీ ప్రభుత్వం రుణమాఫీ చేస్తుందని అనుముల మండల వ్యవసాయ అధికారి సరిత అన్నారు. మండలంలోని కొత్తపల్లి, పంగవానికుంట గ్రామాల్లో సోమవారం మండల వ్యవసాయ అధికారి సరిత ఆధ్వర్యంలో రుణమాఫీ కానీ రైతు కుటుంబాల గుర్తింపు సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన రైతులందరికీ ప్రభుత్వం రూ.2లక్షల వరకు రుణమాఫీ చేస్తుందని, రైతులు ఆందోళన చెందొద్దన్నారు. రుణమాఫీ వర్తించని రైతులు అందుబాటులో ఉండి వివరాలు ఇవ్వాలని కోరారు. రుణమాఫీ కానీ రైతుల వివరాలు సేకరించి సీఎల్ డబ్ల్యూ యాప్‌లో నమోదు చేస్తున్నట్లు తెలిపారు. రుణమాఫీ కాని రైతులు పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్‌కార్డు జిరాక్స్‌లు, కుటుంబ పభ్యుల ధ్రువీకరణ ఫారం నింపి మండల వ్యవసాయ అధికారులకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు తదితరులు ఉన్నారు.

'ఉపాధి' డబ్బులు చెల్లింపులో జాప్యం

- తపాలా సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసిన కూలీలు
- సిబ్బంది లేక ఆలస్యమవుతుందంటున్న అధికారులు

కొండమల్లేపల్లి : ఉపాధి కూలీలకు డబ్బుల చెల్లింపులో కొండమల్లేపల్లి తపాలా కార్యాలయ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఉపాధి కూలీలు వాపోతున్నారు. కొండమల్లేపల్లి పట్టణంలో మొత్తం 722 మందికి జాబ్ కార్డులు ఉండగా వారిలో 443 మంది ఉపాధి పనులకు వెళ్తున్నారు. వీరికి మే, జూన్ నెలకు సంబంధించిన కూలి ఒక్కొక్కరికి రూ.3వేల నుంచి రూ.5వేల వరకు ఇటీవల వారివారి ఖాతాల్లో జమ అయ్యాయి. ఇంత వరకు బాగానే ఉన్న స్థానిక తపాలా కార్యాలయంలో ఐపీపీబీ(ఇండియన్ పోస్టల్ పేమెంట్ బ్యాంక్)సిబ్బంది లేకపోవడంతో ఉపాధి కూలీలకు నగదు పంపిణీలో తీవ్ర జాప్యం జరుగుతుంది. ఈ క్రమంలో సోమవారం ఉపాధి డబ్బులు చెల్లించాలని తపాలా కార్యాలయానికి వచ్చారు. కాగా అక్కడ ఉన్న సిబ్బంది మేం చుట్టూ పక్కల గ్రామాల్లో విధులు నిర్వహిస్తాం, కొండమల్లేపల్లికి చెందిన కూలీలకు నగదు చెల్లించే బాధ్యత తమకు లేదు, వీలునప్పుడు ఇస్తామని దురుసుగా సమాధానం ఇవ్వడంతో కూలీలు సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయమై కొండమల్లేపల్లి ఎస్‌పీఎం హేమ్లాను వివరణ కోరగా స్థానిక తపాలా కార్యాలయంలో పట్టణానికి చెందిన సిబ్బంది లేకపోవడంతో వేరే గ్రామాలకు చెందిన సిబ్బందితో నగదు పంపిణీ చేస్తున్నామని, ఈ క్రమంలోనే జాప్యం జరుగుతుందని తెలిపారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా పరిష్కరిస్తామన్నారు. ఇదిలా ఉంటే నగదు చెల్లింపులో రూ.10 నాణెలను ఎవరూ తీసుకోవడం లేదని, దీంతో రోజూ వాగ్వాదం జరుగుతుందని తెలిపారు.

ఘనంగా పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు

అడవిదేవులపల్లి : జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్‌ను ఉమ్మడి నల్లగొండ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కోట్రా గోవర్ధన్ ఆధ్వర్యంలో కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం 20మంది జన సైనికులు రక్తదానం చేశారు. అనంతరం స్థానిక బస్టాండ్‌లో పులిహోర పొట్లలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జన సైనికులు ఎస్‌కె జానీపాష, కనకయ్య, భార్గవ్, అనిల్, లింగేష్‌యాదవ్, తదితరులున్నారు.

పెద్దవూర : ఏపీ డిప్యూటీ సీఎం, ప్రముఖ నటుడు పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను సోమవారం మండల కేంద్రంలో పవన్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా బాణాసంచా కాల్చి, కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అభిమాన సంఘం నాయకులు కాటేపల్లి రవిగౌడ్, సలీం, సత్యంగౌడ్, జానీ, శేఖర్, వర్మ, సతీష్, జగదీష్, సైదులు, హనుమంతు, రఘు, నాగరాజు, సద్దాం పాల్గొన్నారు.


అడవిదేవులపల్లి : రక్తదానం చేస్తున్న నాయకులు

త్రిపురారం : ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, సినీ హిరో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను త్రిపురారం మండల కేంద్రంలో అభిమానులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, సాయి, కృష్ణ, నగరం కన్న, అంజి, అమామ్, శ్రీను, రాంబాబు, శ్రీను, నగిరి శ్రీను తధితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ ఆశయ సాధనకు కృషిచేద్దాం


మిర్యాలగూడ : వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి


దేవరకొండ : వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

మిర్యాలగూడ : మాజీ ముఖ్యమంత్రి, దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని బంగారుగడ్డలో గల ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైఎస్సార్ చేసిన సేవలు తరతరాలకు ఆదర్శం లాంటివన్నారు. గొప్ప నాయకుడిని కోల్పోవడం కాంగ్రెస్ పార్టీకి, తెలుగు ప్రజలకు తీరని లోటన్నారు. ఆయన స్థానాన్ని ఎవరూ భర్తీ చేయలేరన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

వైఎస్ రాజశేఖరరెడ్డికి నివాళి

చింతపల్లి : మండల కేంద్రంతో మాల్ వెంకటేశ్వర్ నగర్, కుర్మేడ్ గ్రామాల్లో డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఆదర్శ వృద్ధాశ్రమంలో యువకులు వృద్ధులకు పంపిణీ చేశారు. కుర్మేడ్ , మాల్ వెంకటేశ్వర్ నగర్‌లోని వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పానుగంటి రాము, గోవిందు శివ, రామకృష్ణ, శ్రీరాములు పాల్గొన్నారు.

దేవరకొండ : పట్టణంలోని మార్కెట్ యార్డులో వైఎస్సార్ వర్ధంతిని పట్టణ అధ్యక్షుడు ఎండీ.యూనూస్, కాంగ్రెస్ నాయకులు దూదిపాళ్ల వేణుధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి వైఎస్సార్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేష్, అమర్, మురళి, సైదులు, శ్రీనివాసాచారి, వినోద్, ప్రసాద్, శివ, ఖైసర్, జావిద్, నిరంజన్ పాల్గొన్నారు.


చింతపల్లి : పండ్లు పంపిణీ చేస్తున్న యువకులు

బాధితుడికి ఆర్థిక సాయం అందజేత


సుకుమార్ కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేస్తున్న గ్రామస్తులు

తిరుమలగిరి(నాగార్జునసాగర్): మండలంలోని కొంపల్లి గ్రామానికి చెందిన బొడ్డుపల్లి సుకుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు సుకుమార్‌కు అండగా నిలిచేందుకు స్నేహితులు, గ్రామస్తుల సహకారంతో పోగుచేసిన రూ.20వేలను ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం సోమవారం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా సుకుమార్ కుటుంబ సభ్యులు గ్రామస్తులకు, స్నేహితులకు కృతజ్ఞతలు తెలిపారు.

పీహెచ్‌సీని పరిశీలించిన డీటీడీఓ

పెద్దవూర : మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని(పీహెచ్‌సీ) సోమవారం మండల ప్రత్యేక అధికారి, జిల్లా గిరిజన సంక్షేమ అభివృద్ధి అధికారి(డీటీడీఓ) రాజ్‌కుమార్ పరిశీలించారు. పెద్దవూర పీహెచ్‌సీ శిథిలావస్థకు చేరి, చిన్నపాటి వర్షం వచ్చినా పైకప్పు నుంచి కారుతున్న వర్షం నీటితో విలువైన సామగ్రి, రికార్డులు తడిసి ముద్దవుతున్న వైనంపై ఈ నెల ఒకటో తేదీన 'వానొస్తే.. వలవల' శీర్షికన సాక్షి దినపత్రికలో కథనాన్ని ప్రచురించింది. దీనికి స్పందించిన జిల్లా కలెక్టర్ సోమవారం మండల ప్రత్యేక అధికారి రాజ్‌కుమార్‌ను పీహెచ్‌సీని పరిశీలించి వివరాలు తెలుసుకోవాలని ఆదేశించారు. దీంతో ఆయన పీహెచ్‌సీని సందర్శించి ప్రతి గదిని పరిశీలించారు. వైద్య సిబ్బంది తాము పడుతున్న అవస్థలను ఆయనకు వివరించారు. వర్షానికి పీహెచ్‌సీ భవనం మొత్తం తడిసి నీరు కారుతుండటంతో గోడలకు సైతం విద్యుత్ షాక్ సర్క్యూట్ అవుతుందని ఆయనకు విన్నవించారు. విలువైన సామగ్రితో పాటు, రికార్డులు, మెడిసిన్‌లు సైతం తడిసిపోతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా డీటీడీఓ రాజ్‌కుమార్ మాట్లాడుతూ పంచాయతీ సిబ్బందితో భవనంపై పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించాలని ఎంపీడీఓకు సూచించారు. విద్యుత్ సర్క్యూట్‌కు గల కారణాలను తెలుసుకుని మరమ్మతులు చేయించాలని పేర్కొన్నారు. అనంతరం రూ.1.5 కోట్లతో నిర్మిస్తున్న నూతన భవనాన్ని పరిశీలించారు. భవన నిర్మాణ పనులలో జాప్యం ఎందుకు జరుగుతుందని, త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ సరోజ పావని, ఎంపీడీఓ ఉమాదేవి, వైద్యాధికారి డాక్టర్ నగేష్, పంచాయతీ కార్యదర్శి విజయ్‌కుమార్, వైద్య సిబ్బంది ఉన్నారు.

సాక్షి ఎఫెక్ట్..


పెద్దవూర పీహెచ్‌సీని పరిశీలిస్తున్న డీటీడీఓ రాజ్‌కుమార్

నీట మునిగిన పత్తిచేను

చందంపేట : ఇటీవల కురిసిన వర్షాలకు నక్కలగండి ప్రాజెక్టు వెనుక జలాలు నిండడంతో పైన ఉన్న నక్కలగండితండా వాసులకు చెందిన సుమారు 40 ఎకరాల పత్తి పనీట మునిగినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై ఆర్ఐ నజీర్ పంటలను పరిశీలించారు.

మక్కపల్లిలో మిర్చి పంట

గుర్రంపోడు : మండలంలోని మక్కపల్లి గ్రామంలో వర్షానికి మల్లెబోయిన శ్రీను అనే రైతుకు చెందిన మూడు ఎకరాల మిర్చిపంటలో ఇసుక మేట వేయడంతో పంట పూర్తిగా దెబ్బతింది. నెల రోజుల క్రితం నాటు వేయగా పంట పూర్తిగా దెబ్బతింది. వ్యవసాయాధికారులు పంట నష్టాన్ని సోమవారం పరిశీలించారు.


నక్కలగండి వెనక జలాలతో నీట మునిగిన పత్తి చేను


గుర్రంపోడు : మక్కపల్లిలో నీట మునిగిన వరి

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

త్రిపురారం : నిడమనూరు మండల కేంద్రానికి చెందిన జినుకుంట్ల వెంకన్నకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.60వేల చెక్కును కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అంకతి సత్యం సోమవారం కార్యకర్తలతో కలిసి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతున్న ఆపద సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరంలాంటిందన్నారు. బాధితుల ఎవరైనా సీఎం రిలీఫ్ ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కుచం సతీష్, కొండ శ్రీనివాస్ రెడ్డి, పగిళ్ల శివ, మెరుగు మధు, ఉన్నం శ్రీనివాస్, లక్ష్మారెడ్డి, వెంకటయ్య, శ్రీనివాస్, నర్సింహ, రాకేష్ పాల్గొన్నారు.